బుచ్చి ప్రజల త్రాగునీటికి 85 కోట్లు మంజూరు

బుచ్చి డిసెంబర్ 9 ప్రభాతవార్త సంగం ఆనకట్ట వద్ద నుండి బుచ్చిరెడ్డిపాళెం వరకు త్రాగునీటి పథకానికి 85 కోట్లు మంజూరు అయినట్లు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. అమృత్ 2.0 పథకం కింద ఈ నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 40 కోట్లు,రాష్ట్ర ప్రభుత్వం 45కోట్లు అని ఆయన తెలిపారు.ఈ స్కీం వల్ల బుచ్చి రెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని ప్రతి ఇంటికి కుళాయి వస్తుందని,త్రాగునీటి సమస్య ఉండదని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి,ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ స్కీం వల్ల కొన్ని తరాలు బుచ్చిరెడ్డిపాళెంలో త్రాగునీటి సమస్యవే ఉండదని చెప్పవచ్చు.

గంగాకామాక్షి,మల్లికార్జునస్వామికి కళ్యాణం

బుచ్చి డిసెంబర్ 9 ప్రభాతవార్త పవిత్రపు ణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి సన్నిధి లోస్వామి అమ్మవార్లకు ఘనం గాకళ్యాణం నిర్వహించారు.భక్తులుస్వామి అమ్మవార్లను దర్శించుకొని తీర్ద ప్రసా దాలు స్వీకరించారు. కార్యక్రమాలను పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, డబ్బుగుంట వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.

ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టండి

నెల్లూరు అర్బన్, డిసెంబరు 9, ప్రభాతవార్త: మాండోస్ తుఫానునేపథ్యంలో జిల్లాలో ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో మంత్రి తొలుత జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, ఎస్పీ సి.హెచ్.విజయ రావులతో కలిసి జిల్లా అధికారులతో మాండోస్ తుఫాను సహాయక చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జిల్లాలో మాండోస్ తుఫాను నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ సంబంధిత అధికారులందరూ ఎటువంటి పరిస్థితులైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉన్నారని అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు ఇప్పటికే చేపట్టారని వివరించారు. ముఖ్యంగా మత్స్యకారులు చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్లకుండా ఇప్పటికే వారిని అప్రమత్తం చేయడం జరిగిందని, చేపల వేటకు వెళ్లిన వారిని తిరిగి రప్పించడం జరిగిందని చెప్పారు. పాఠశాలలకు కూడా ఈ రోజు ప్రభుత్వ సెలవు ప్రకటించామని, రేపు, ఎల్లుండి రెండు రోజులు ప్రభుత్వ సెలవులేనన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులందరూ సమన్వయంతో కలిసికట్టుగా పని చేయాలని సూచించామన్నారు. జలమయమయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తుఫాను షెల్టర్లు, పునరావాస కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. ఎక్కడైనా నీరు నిలిచి ఉంటే తొలగించేందుకు అన్ని ముంస్థు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే పారిశుధ్యం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. వృద్ధులు, పిల్లలకు అవసరమైన మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వర్షపు నీటిని తొలగించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. లేట్ ఖరీఫ్, ముందస్తు రబీ పంటలు సాగవుతున్న దృష్ట్యా వర్షాల కారణంగా రైతులు ఇబ్బంది పడకుండా ఈ పంట నమోదు కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని వ్యవసాయ అధికారులకు సూచించామన్నారు. సోమశిల, కండలేరు రిజర్వాయర్ల నుంచి నీటిని క్రమబద్ధంగా విడుదల చేయాలని, ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీటినని విడుదల చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించరాదని స్పష్టమైన ఆదేశాలు అధికారులకు ఇచ్చామన్నారు. ఎక్కడైనా సాగనీటి కాలువలు బలహీనంగా ఉంటే గమనించి వాటిని పటిష్టం చేయాలని సూచించామన్నారు. విద్యుత్ స్తంభాలు ఎక్కడైనా పడిపోతే వెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించామన్నారు. జేసీబీలు, జనరేటర్లు, విద్యుత్ రంపాలు తదితర సామగ్రిని జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంచుకుందన్నారు. ఎక్కడైనా అవసరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు, ప్రమాదాల నివారించేందుకు జిల్లాకు రెండు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఒక ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు అందుబాటులో సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టాలు జరగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. ఎవరైనా సరే వర్షాలు తుఫాను సంబంధించి ఏదైనా సమాచారం తెలియజేయడానికి జిల్లాలో కంట్రోల్ విభాగం 1077 టోల్ ఫ్రీ నెంబర్‌తో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైతే నివారించడానికి మండలాల్లో ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. అంతకు మునుపు జిల్లా కలెక్టర్ మంత్రికి వివరిస్తూ జిల్లాలో మాండోస్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో గత నాలుగు రోజులుగా జిల్లా అధికార యంత్రాంగం అంతా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టిందన్నారు. జిల్లా కేంద్రంలో 1077 టోల్ ఫ్రీ నెంబర్‌తో కంట్రోల్ విభాగం మూడు రోజుల నుంచి పని చేస్తుందని, అన్ని ప్రభుత్వ శాఖల నుంచి తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే మండలాల్లో కూడా కంట్రోల్ విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని ప్రభుత్వ శాఖల నుంచి సిబ్బందికి విధులు కేటాయించడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను అప్రమత్తం చేశామని గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందించాలని సూచించామన్నారు. ఆపద మిత్రలను తుఫాను సహాయక చర్యలో భాగస్వాములను చేస్తున్నామన్నారు.సోమశిల, కండలేరు జలాశయాల్లో ఇన్‌ఫ్లోను బట్టి నీటిని దిగువకు విడుదల చేసేందుకు నిరంతరం సిబ్బంది విడుదల చేసేందుకు నిరంతరం సిబ్బంది విధులు నిర్వహించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రజలను అప్రమత్తం చేశామని సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశామన్నారు. చెరువులన్నీ పూర్తిగా నిండాయని, పొంగి పొర్లితే తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సూచనలు ఇచ్చామన్నారు. బియ్యము, నూనె, పప్పు, ఉప్పు తదితర నిత్యావసర సరుకులు కావలసినంత సిద్ధంగా అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో గత 24 గంటలుగా వర్షం కురుస్తోందని సరాసరి 2 మి.మి వర్షపాతం నమోదైందన్నారు. జిల్లాలో చెట్లు పడిపోయి రహదారుల్లో రాకపోకలకు అంతరాయం కలగకుండా చెట్టు వెంటనే తొలగించేందు కోసం జేసీబీలు, విద్యుత్ రంపాలు జనరేటర్లు సిద్ధంగా ఉంచుకున్నామని, పెట్రోలు, డీజిల్ బంకుల యజమానులతో మాట్లాడి అవసరమైనంత సిద్ధంగా ఉంచుకున్నామని చెప్పారు. జిల్లాలో భారీ వర్షాల గురించి ప్రజలకు ముఖ్యంగా రైతులకు సమాచారం అందించి అప్రమత్తం చేశామన్నారు.

మెడికవర్ క్యాలెండర్‌ని ఆవిష్కరించిన మంత్రి, ఎమ్మెల్యే

నెల్లూరు డిసెంబర్ 9, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ ప్రచురించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర వ్యవసాయశాఖామాత్యులు కాకాణి.గోవర్ధన్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డిలు ఆవిష్కరించారు. మెడికవర్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వరరెడ్డి, సెంటర్ హెడ్ డాక్టర్ గణేష్, ఆ ఆసుపత్రి పిఆర్వో చందువర్మతో కలిసి నెల్లూరులోని వారి వారి నివాసాల్లో క్యాలెండర్‌ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. మెడికవర్ ప్రచురించిన వివిధ రకాల క్యాలెండర్లు చాలా బాగున్నాయని కొనియాడారు.

డీఆర్‌డీవో సలహాదారును కలిసిన కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 9, ప్రభాతవార్త: భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) సలహాదారు డాక్టర్ సతీష్ రెడ్డిని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సతీష్‌రెడ్డి నెల్లూరు పర్యటనలో భాగంగా నగరంలోని స్థానిక టెక్కేమిట్ట ప్రాంతంలోని ఆయన నివాసంలో కమిషనర్ బేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను కమిషనర్ వారికి వివరించారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయండి

నెల్లూరు అర్బన్, డిసెంబరు 9, ప్రభాతవార్త: జిల్లాలో కొత్తగా మంజూరై చేపడుతున్న జాతీయ రహదారులకు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు, రైల్వే పరిశ్రమల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు రెవెన్యూ డివిజన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో భూసేకరణ, అలినేషన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్‌తో కలిసి రెవెన్యూ డివిజన్ అధికారులు, సంబంధిత ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి డివిజన్‌ల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన వివిధ ప్రాజెక్టులకు కావలసిన భూములను సేకరించడంలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి ప్రాజెక్టుకు సంబంధించి ప్రాజెక్టు వారీగా నిర్దిష్టమైన గడువును నిర్ధారించుకుని ఆ గడువు లోగా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసేలా రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలన్నారు. వివిధ ప్రాజెక్టుల భూ సేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అనెగ్జర్ 6లను త్వరగా మంజూరు అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాకు మంజూరైన వివిధ ప్రాజెక్టులకు కావలసిన భూములను సేకరించడంతో పాటు అలినేషన్, అడ్వాన్స్ పొజిషన్ ఇవ్వడంలో చాలా ఆలస్యం అవుతోందని, రెవెన్యూ డివిజనల్ అధికారులు ఇకనైనా ఎటువంటి జాప్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ప్రక్రియను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలన్నారు. నేషనల్ హైవేస్, రైల్వేస్, ఎపిఐఐసి, ఇరిగేషన్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు.భూ సేకరణ ప్రక్రియ ప్రక్రియను పూర్తి చేసి సంబంధిత ప్రాజెక్టులకు అప్పగించిన భూముల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రెవెన్యూ సంబంధిత ప్రాజెక్టుల అధికారులు సమన్వయంతో పని చేసి త్వరితగతిన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి ఆయా ప్రాజెక్టులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

తుఫాను కారణంగా జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశం

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 9, ప్రభాతవార్త: మాండూస్ తుఫాను కారణంగా ప్రజలకు 24 గంటలు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పోలీసు అధికారులు అందుబాటులో ఉండేలా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 63043 86639 ను ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ విజయరావు శుక్రవారం ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వర్షం కురుస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలకు అన్ని విధాలా సమాయక చర్యలు చేపడుతూ ముమ్మరంగా విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. రెవెన్యూ, మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారుల సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సహాయార్థం, సహాయక చర్యల కోసం పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని చెప్పారు. వాగులు, వంకలు, చెరువులు, జలాశయాలు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలింపు, నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. గాలుల కారణంగా ప్రజలకు, ప్రజా రవాణా వ్యవస్థకు ఇబ్బంది కలగకుండా చూడాలని పేర్కొన్నారు. రోడ్లపై విరిగిన చెట్లు వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో సహాయక చర్యల కోసం పోలీసు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. తుఫాను కారణంగా ఏమైనా ఘటనలు తలెత్తినా, అత్యవసర పరిస్థితి వచ్చినా, సమస్యలకు గురైనా ప్రజలు వెంటనే డయల్ 100 లేదా ప్రత్యేక పోలీసు కంట్రోల్ రూమ్ నెంబరు 63043 86639కు సమాచారం తెలిపితే సహాయ చర్యలు చేయడానికి నెల్లూరు జిల్లా పోలీసు యంత్రాంగం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

షెడ్యూల్ ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలి

నెల్లూరు,డిసెంబరు9 ప్రభాతవార్త-విద్య బోర్డు షెడ్యూల్ ప్రకారం అధ్యాపకులు సిలబస్ ను పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయ్యాలని ఇంటర్ బోర్డు ఆర్‌జేడీ వివి.సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని స్థానిక డికె జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలల నిర్వాహకుల సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. 2023లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పక్కాగా ప్రాక్టికల్స్, పబ్లిక్ పరీక్షలకు నిర్వహించనున్నామన్నారు. జిల్లాలోని అనేక సెంటర్స్‌లో కెమెరాలు, మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో లేవని వాటిని వెంటనే ఏర్పాటు చేసుకోవాలని కళాశాలల యాజమాన్యాలకు సూచించారు. ఇటీవల మైనర్‌బాలికలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని వాటిని నివారించేందుకు అధికారి టి.వరప్రసాద్‌రావు మాట్లాడుతు సమాజంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను, అన్యాయాలను నివారించేందకు ప్రభుత్వం ఫోక్సో చట్టాన్ని ఏర్పాటుచేసి కఠినంగా అమలు చేస్తుందన్నారు. గతంలో లాగా కాకుండా పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో శాశ్వసంతగా మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతరం నాడు నేడు పనులమీద జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమీక్షను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వృత్తివిద్యాశాఖ అధికారి మధుబాబు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమఅధికారి బి.వెంక య్య, టి.గోపాల్‌రెడ్డి సమత, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

మైపాడులో ఎగిసిపడుతున్న సముద్రం

ఇందుకూరుపేట డిసెంబర్ 9 ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలం మైపాడు గ్రామంలోని సముద్ర తీరప్రాంతం తుపాన్ ప్రభావంతో అలల ఉద్రికత్తతతో దుకాణాలు నీట మునిగియాయి. సముద్రం సుమారు 120 అడుగులు మేర ముందుకు రావడంతో మత్యకారులు అప్రమత్తమై ఒడ్డున ఉన్న పడవలు,వలలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అప్రమత్తమైన తీర ప్రాంత వాసులు ముందు జాగ్రత్తలు చేపట్టారు.మాండూస్ తుఫాన్ ప్రభావంతో సముద్ర తీరంలో అలలు తీవ్రత అధికాంగా ఉంది. చలిగాలులతో స్థానికులు హడలిపోతున్నారు. సముద్రం అలలు రోడ్డును తాకుతున్నాయి.ఈ సందర్భంగా ఎస్ఐ వాసు మాట్లాడుతు సముద్ర తీరం అల్లకోల్లంగా ఉండడంతో పర్యాటకులను అ ప్రమత్తం చేస్తు భద్రతా చర్యలు చేపటినట్లు తెలిపారు.యాత్రికులకు కౌన్సిలింగ్ ఇచ్చి వెనుకకు పంపి వేశారు.తుపాన్ ప్రభావం ముగిసేంత వరకు యాత్రికులు మైపాడు బీచ్‌వద్దకు రావద్దని సురక్షితంగా ఉండాలని సూచించారు.

సిఎం ప్రైజ్‌మనీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మంత్రి కాకాణి

నెల్లూరు,డిసెంబరు9 ప్రభాతవార్త-విద్య జగనన్న క్రీడాసంభరాల్లో భాగంగా జిల్లా క్రీడాప్రాధికారసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని స్థానిక ఎసీసు బ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో జోనల్ స్థాయి సిఎం ప్రైజ్‌మనీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలచేసి టోర్నమెంట్‌ను లాంచనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సిఎం ప్రైజ్‌మనీ టోర్నమెంట్‌లను నిర్వహించటం జరుగుతుందన్నారు. నిర్ధిష్టమైన ప్రణాళికతో ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించటం జరగుతుందన్నారు.అలాగే క్రీడలను మరింత ప్రోత్సహించేందుకు నూతన స్టేడియంల ఏర్పాటు, మౌళికవసతులు కల్పన, శిక్షణాకేంద్రాల నిర్వహణ వంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. క్రీడల్లో గెలుపోటములు సాధారణమని, ఓడిన వారు రెటి ంచిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలన్నారు. అనంతరం మరో ముఖ్యఅతిధి జిల్లా పరషత్‌చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతు జిల్లా పరిషత్ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తామని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటూ క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడల్లో రాణించిన యువత అన్నీ రంగాల్లో చురుగ్గా ఉంటారన్నారు. క్రీడల్లో పాల్గొనటం వలన సోదరభావం పెరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు ఆమె ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.కార్పోరేషన్ మేయర్ స్రవంతి, జెడ్పీసిఈఓ చిరంజీ వి, రాష్ట్రస్పోర్ట్స్ అధారికి డైరెక్టర్ కాలువ నరిసింహులు, చీఫ్‌కోచ్ యతిరాజ్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మైపాడులో ఎగిసిపడుతున్న సముద్రం

ఇందుకూరుపేట డిసెంబర్ 9 ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలం మైపాడు గ్రామంలోని సముద్ర తీరప్రాంతం తుపాన్ ప్రభావంతో అలల ఉద్రికత్తతతో దుకాణాలు నీట మునిగియాయి. సముద్రం సుమారు 120 అడుగులు మేర ముందుకు రావడంతో మత్యకారులు అప్రమత్తమై ఒడ్డున ఉన్న పడవలు,వలలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అప్రమత్తమైన తీర ప్రాంత వాసులు ముందు జాగ్రత్తలు చేపట్టారు.మాండూస్ తుఫాన్ ప్రభావంతో సముద్ర తీరంలో అలలు తీవ్రత అధికాంగా ఉంది. చలిగాలులతో స్థానికులు హడలిపోతున్నారు. సముద్రం అలలు రోడ్డును తాకుతున్నాయి.ఈ సందర్భంగా ఎస్ఐ వాసు మాట్లాడుతు సముద్ర తీరం అల్లకోల్లంగా ఉండడంతో పర్యాటకులను అ ప్రమత్తం చేస్తు భద్రతా చర్యలు చేపటినట్లు తెలిపారు.యాత్రికులకు కౌన్సిలింగ్ ఇచ్చి వెనుకకు పంపి వేశారు.తుపాన్ ప్రభావం ముగిసేంత వరకు యాత్రికులు మైపాడు బీచ్‌వద్దకు రావద్దని సురక్షితంగా ఉండాలని సూచించారు.

మోడల్ కెరీర్ సెంటర్‌కు ప్రశంసలు

నెల్లూరు అర్బన్, డిసెంబరు 9, ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో నూతనంగా ప్రారంభించిన మోడల్ కెరీర్ సెంటర్‌కు రక్షక మంత్రి సింటాఫిక్ సలహాదారుడు మాజీ డీఆండీవో జి.సతీష్‌రెడ్డి పర్యటన చేశారు. ఉపాధి కార్యాలయం మోడల్ కెరీర్ సెంటర్‌గా మారిన విధానము జరుగుతున్న ట్రైనింగ్, కౌన్సిలింగ్ జరుగుతున్న విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ ప్రైవేట్ ట్రైనింగ్ అయిన అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ లెటర్స్‌ని అందజేశారు. జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఎ.సురేష్‌కుమార్‌ను వారి సిబ్బందిని అభినందించి భవిష్యత్తులో టెక్నాలజీకి సంబంధించి కోర్సుల ద్వారా యువతకు ఉపాధి కల్పించాలని ఈ సందర్భంగా తెలిపారు.

ఎమ్మెల్యే చొరవతో మున్సిపాలిటీకి రూ.26.8కోట్లు



కందుకూరు డిశంబరు 9, ప్రభాతవార్త కందుకూరు శాసనసభ్యులు ఎం.మహీధర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు కందుకూరు మున్సిపాలిటీకి ము ఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.26.8కోట్లు నిధులును విడుదల చేశారు.కందుకూరు మున్సిపల్ అభివృద్ధికి కావల్సిన నిధుల విషయం గురించి శాసనసభ్యులు నెల్లూరులో ముఖ్యమంత్రిని కలిసి ఎమ్మెల్యే వివరించారు.ఈ మేరకు తాడేపల్లిలో జరిగిన గురువారం జరిగిన ఎమ్మెల్యేల సమావేశంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిధులు విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ మేరకు ఆదేశాలు పంపారు.దీంతో కందుకూరు పట్టణంలో గత కొంతకాలంగా ప్రతిపాదనలు పంపి నిధులేమితో నిలిచిపోయిన పనులు పున:ప్రారంభంకానున్నాయి.

పల్లిపాడుడైట్ నందు ఘనంగా ముగిసిన కళా ఉత్సవ్

ఇందుకూరు పేట డిసెంబర్ 9 ప్రభాతవార్త: ఇందుకూరుపేట మండలం పల్లిపాడు ప్రభుత్వం జిల్లా విద్యా సంస్థనందు జిల్లా స్థాయిలో కళా ఉత్సవ్ కార్యక్రమం ఘనంగా ముగిసినట్లు సంస్థ ప్రిన్సిపల్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి సంవత్సరం జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో కళా ఉత్సవ్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా స్థాయిలో ప్రభుత్వ డైట్ నందు ఈకార్యక్రమం నిర్వహించ బడుతుందని ఈకార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అన్ని యాజమాన్యాల పాఠశాలలు,కళాశాలల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. నెల్లూరు జిల్లాలోని 15 పాఠశాలలు మరియు కళాశాలల నుండి 50 మంది విద్యార్థిని విద్యార్థులు పది విభాగాలలో పోటీ పడ్డారని ఒక్కొక్క విభాగంలో ప్రథమస్థానంలో నిలిచిన వారు రాష్ట్ర స్థాయిలో కళా ఉత్సవ్‌కు ఎంపికైయ్యారని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో కళా ఉత్సవ్ డిసెంబర్ 12,13 తేదిలలో విజయవాడలో జరుగుతాయని తెలిపారు. ప్రథమస్థాయిలో నిలిచిన విద్యార్థులు జి నరేంద్ర (చెముడుగుంట), దోనాస్పందన్ (నెల్లూరు),బి సురేంద్ర (చెముడుగుంట), ఎస్‌కె అయేషా నస్రీన్ (ఆత్మకూరు),ఎస్‌కె ఆర్‌సియా (దామరమడుగు),పి జగన్ (దామరమడుగు),జి పూజితా (ఊటుకూరు) విజేతలుగా బహుమతులు అందుకున్నారు.న్యాయ నిర్ణేతలుగా అచ్చుత్ మణి,పి బాస్కర్,ఏ విజయ్‌కుమార్, వ్యవహరించారు.ఈకార్యక్రమంలో డైట్ అద్యాపకులు డాక్టర్ ఆర్ బాలాజి రావు,పి అల్తాప్, ఎస్‌కె జులేకాబి, బి .దశరదరామిరెడ్డి,ఎస్ బోయిదాస్,కె విజయ్‌చందర్,ఎస్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు శిక్షణా తరగతులు

ఉదయగిరి డిసెంబర్ 9 ప్రభాతవార్త: ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని ఉదయగిరి,దుత్తలూరు, మండలాలలో సర్పంచ్‌ల శిక్షణా తరగతులను ఎమ్మే ల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి పథకం ప్రజల వద్దకు చేరేటేట్లు ఆయా గ్రామాలలోని సమస్యలను తీర్చుకునే విధంగా సర్పంచ్‌లు అంచనాలు తయారు చేసి వాటిని నా వద్దకు తీసుకొని వస్తే సమస్యను పరిష్కరించే విధంగాకృషి చేస్తానని అన్నారు. అంతే కాకుండా 2024లో మన సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సిఎం చేసే విధంగా గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ప్రతి సర్పంచ్ బాద్యతగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు.

బాధితులకు నిత్యావసర సరుకులు

ఇందుకూరు పేట డిసెంబర్ 9 ప్రభాతవార్త: ఇందుకూరుపేట మండలం కొమరిక గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాదితులకు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పేట ఇందుకూరుపేట మండల కన్వీనర్ మవూలూరు శ్రీనివాసులురెడ్డి చేతుల మీదుగా నిత్యావసర సరుకులు పంపీణి చేశారు.
ఈకార్యక్రమంలో రైతు విభాగం నాయకులు గూడూరు శివకుమార్‌రెడ్డి,గ్రామ వాలింటరీలు,వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ పావులు కదుపుతున్న చేజర్ల సుబ్బారెడ్డి

ఉదయగిరి డిసెంబర్ 9 ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి రాజకీ యంగా చేజర్ల సుబ్బారెడ్డి అనే పేరు రావడం చర్చిన్యాంశం అయినది.చేజర్ల సుబ్బరెడ్డి నియోజకవర్గం అంతా కలయతిరిగుతు రాజకీ యంగా తన ఉనికి నిలబెట్టుకునేందుకు పేద వారికి ఆపన్న హస్తం అందిస్తు,రాజకీయంగా నేతలు కలుపుకొని పోవడం రాజకీయంగా చర్చిన్యాంశం అయింది.ఉదయగిరిలో స్థానిక నేతలతో సమావేశం అయి భవిష్యత్తు కాలంలో రాబోయే ఎలక్షన్‌లో విధివిధానాలు రూపొందించి వాటిని అమలు పరచే విధంగా సన్నాహాలు చేస్తున్నారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టిలో పడివిధంగా పేదవారికి సహాయసహకారాలు అందిస్తు ముందుకెళుతున్నాడు.రాబోయే రోజులలో బలమైన రాజకీయశక్తిగా చేజర్ల సుబ్బారెడ్డి ఎదిగే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

చలిగాలులు,ఎడతెరపలేని వర్షం

బుచ్చి డిసెంబర్ 9 ప్రభాతవార్త: మండూస్ తుఫాన్ కారణంలో మండలంలో ఎడతే రపలేని వర్షం, ఈదురు గాలులతో ప్రజలు హడలిపోతు న్నారు.రోడ్లన్ని జలమయమై య్యాయి. చలిగాలులు ప్రజల్ని హడలెత్తిస్తు న్నాయి.తుఫాన్ ఎప్పుడు పోతుందా అని ప్రజలు ఉత్కంఠభరితంగా ఎదురు చూస్తు న్నారు.పేదప్రజలు ఇండ్లకే పరిమితమై పోయా రు. మండూస్ తుఫాన్ ప్రజల్ని హడలిత్తిస్తు ంది.

మానవ హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సాల్మన్‌రాజు

అల్లూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త: అల్లూరు వాసి రాష్ట్ర మానవ హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎల్లు సాల్మన్‌రాజు ఎన్నికైనందుకు సంతోషంగా వుందని అతని స్నేహితులు తెలిపారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ మానవ హక్కు జాతీయ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షులు రమేష్‌బాబు, జాతీయ డైరెక్టర్ పేరేస్‌బాబులు నా మీద నమ్మకం వుంచి మానవ హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎక్కడైనా మానవ హక్కులకు అన్యాయం జరిగినా మానవ హక్కుల కోసం పోరాడతానని ఆయన తెలిపారు.

ప్రతి విద్యార్థికి క్రీడల పట్ల మక్కువ పెంచాలి

కావలి, డిసెంబరు 9 ప్రభాతవార్త:విద్యతో పాటు ప్రతి విద్యార్థికి క్రీడల పట్ల మక్కువ పెంచి క్రీడల్లో పాల్గొనేలా పాటుపడాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి జవహర్ భారతి కళాశాలలో డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి క్రీడా మైదానం లో శుక్రవారం విక్రమ సింహపురి యూనివ ర్శిటీ అథ్లెటిక్ క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీల్ని ఎమ్మెల్యే ప్రతాప్‌కు మార్‌రెడ్డి ప్రారంభించారు.క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జవహర్ భారతి కళాశాలను అన్ని కోణాలలో తీర్చిదిద్దిన ఘనత స్వర్గీయ డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డికి దక్కిందన్నారు. అనంతరం పరుగు పందెం, జావెలన్‌త్రో, లాంగ్‌జంప్, హైజంప్, తదితర పోటీల్ని విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి సునీత, కావలి డిఎస్పీ వెంకట రమణ, విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రమణ్యనాయుడు, క్రీడా పోటీల పరిశీలకులు నారాయణరాజు, కార్యదర్శి డాక్టర్ ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలి

కావలి, డిసెంబరు 9 ప్రభాతవార్త: టిడ్కో ఇళ్ళను యుద్ధప్రాతిపదికన లబ్ధిదారులకు అందజేయాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. కావలి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిరసన నినాదాలు ప్రదర్శనతో కూడిన ధర్నాను నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఐ పార్టీ నేతలు దమ్ము దర్గాబాబు, పసుపులేటి మహేష్, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, కె.నాగరాజు, టి.బోస్, తదితరులు పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ల దాటినా టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు కట్టబెట్టకుండా మూలనపడేశారని దుయ్యబట్టారు. టిడ్కో ఇళ్ళకు మౌలిక అవసరాలైన తాగునీరు, విద్యుత్, డ్రైనేజి, చెత్త సేకరణ, రోడ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. సొంత ఇల్లు కల నెరవేర్చుకునేందుకు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రభుత్వానికి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఇళ్లు కట్టబెట్టకపోగా లబ్ధిదారులు అప్పుల పాలయ్యారన్నారు. వెంటనే టిడ్కో ఇళ్ళకు వసతులు కల్పించి లబ్ధిదారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

తుఫాన్ ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా వుండండి

అల్లూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త: ముంచుకొస్తున్న మాండోస్ తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా వుండాలని శుక్రవారం ఎంపిడివో శ్రీదేవి ఆదేశించారు. తుఫాన్ తీవ్రత దృష్ట్యా సెక్రటరీలు, సంబంధిత సచివాలయ సిబ్బంది వారి కార్యాలయంలో అందుబాటులో వుండి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలకు అంతరాయం కల్గకుండా రోడ్లపై చెట్లు అడ్డంగా పడి వుంటే తక్షణమే తొలగించాలని కోరారు. ఎక్కడైనా నీరు ఎక్కువుగా నిల్వ చేరి వుంటే సహాయక చర్యలు చేపట్టాలన్నారు. శని, ఆదివారాలలో అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నామని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. కంట్రోల్ రూమ్ ఇన్‌చార్జ్‌గా వున్న జూనియర్ అసిస్టెంట్ నాగరాజు ఫోన్ నెం.9908566219కు సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా వుండాలని తెలిపారు.

గిరిజనులకు సింగపూర్ వాసుల వితరణ

ఇందుకూరుపేట డిసెంబర్ 9ప్రభాతవార్త: ఇందుకూరు పేట మండలం కొమరిక గ్రామంలోని గిరిజన కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన గిరిజన కుటుంబాలకు సింగపూర్ కమ్యూనిటీ అసిస్టెట్స్ వారి సహాయంతో సింగపూర్‌లో నివాసం ఉంటున్న పోచారెడ్డి దాతృత్వంతో నేషనల్ డ్రైబల్ పెడరేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు పి .చెంచయ్య ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపాడు నిత్యావసర సరుకులు,నగదు,దుప్పట్లు పంపీణి చేశారు.అనంతరం ఆ కాలనీలోని 25 కుటుంబాలకు దుప్పట్లు పంపీణి చేశారు.ఈ సందర్భంగా పోచారెడ్డి సురేష్ మాట్లాడుతు డిసెంబర్ ,జనవరి చలికాలంలో నిరుపేదలైన గిరిజనులకు తన వంతుగా దుప్పట్లు, అగ్ని ప్రమాదానికి గురైన గిరిజన కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపీణి చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా పులి చెంచయ్య మాట్లాడుతు అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక గిరిజన నాయకులు ఎన్‌టిఎప్ నాయకులు గోల్‌కొండ చాముండి తెలియజేయడంతో సకాలంలో స్పందించిన సింగపూర్ నివాసి పోచారెడ్డి సురేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. అలాగే గిరిజన సంక్షేమాధికారులకు ఐటిడిఎ పిఒ డాక్టర్ రాణి మందాకు ఈవిషయం తెలియజేశామని వారు వెంటనే స్పందించారని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన నాయకులు సురేంద్ర,మణి,నాగరాజు,రాజా తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి మండలంలో తుఫాన్ ప్రభావం;పాఠశాలలకు శలవు.

కలిగిరి,డిశెంబర్09,ప్రభాతవార్త;మాండూస్ తుఫాన్ కలిగిరిమండలంలో ప్రభావంఅధికంగా కనిపిస్తుంది .మండలంలో వర్షాలు పడుతున్నాయి.అదేవిధంగా ఈదురుగాలులు ప్రజల్ని వణికిస్తున్నాయి. తుఫాన్ ప్రభావంతో మెట్టరైతు విలవిల లాడుతున్నాడు. ఇక15 రోజుల్లో మినుము కోతకు రానుంది. వర్షమంటూ అధిమైతే మినుము కాయలోకి నీరుచేరి రైతును నష్టపరుస్తుందని రైతు దిగులు పడుతున్నాడు. ఇది ఇలా ఉంటే మాండూతుపాన్ కారణంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కలిగిరిలో శుక్రవారం మద్యాహ్నంనుండి అన్ని పాఠశాలలకూ శలవులు ప్రకటించారు.

విశ్వనాదరావుపేటలో మెడికల్ క్యాంప్

బిట్రగుంట,డిశంబర్9,ప్రభాతవార్త; బోగోలు మండలం విశ్వనాదరావుపేట ఒకటవ సచివాలయమునందు శుక్రవారం ఫ్యామిలి ఫిజీషియన్ మెడికల్‌క్యాంప్ జరిగింది.కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాదికారిణి డాక్టర్ సీమతబాసు ఆద్వర్యంలో జరిగిన ఈమెడికల్‌క్యాంపులో కావలి డిప్యూటి డి.ఎం.అండ్ హెచ్‌ఒ బ్రిజి త తనిఖిచేసి రోగులకు ఏవిదమైన సేవలం దిస్తున్నారో పరిశీలించారు.ఫ్యామిలి ఫిజీషి యన్ కార్యక్రమంపై ప్రజలలో చైతన్యంతెచ్చి అందరు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు .ప్రస్తుత సీజన్‌లో వస్తున్న వ్యాదులపై దృష్టిపెట్టి అవగాహన కల్పించాలని ఆమె సూచించా రు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గందూరి.మంజుల,పంచాయతి కార్యదర్శి మహబూ బ్‌బాష, వై.సి.పినేత గందూరి.శ్రీనివాసులు,ఉపసర్పంచ్ పెండ్లి. వెంకటేశ్వర్లు, ఎ.ఎన్. ఎమ్‌లె, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరంలో 370 మంది రక్తదానం

కావలి, డిసెంబరు 9 ప్రభాతవార్త: కావలి పట్టణంలోని టీం సేవియర్స్ వాలెంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ సెంటర్స్‌లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 370 మందికి పైగా రక్తదానం చేశారు. పట్టణంలోని రెడ్‌క్రాస్ రక్తకేంద్రం, విశ్వోదయ ఇంజనీరింగ్ కళాశాల, శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాలలో విద్యార్థులు భారీగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ నళిని పద్మ, హరినారపరెడ్డి, యోగా శిక్షకులు జనార్దన్ గురూజీ, రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్, కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, బిఎస్ ప్రసాద్‌లు పాల్గొని రక్తదాన శిబిరాలను పర్యవేక్షించారు. టీం సేవియర్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రణీత్ రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మాధురి, కీర్తి, దీపిక, నవ్య, మాన్య, జాహ్నవి, కరిష్మా, స్వాతి, శ్రావణి, లిఖిత, హర్ష, వినీల్, రమణ, శ్రీను, కౌసిక్, భార్గవ్, నాగేంద్ర, పవన్‌సాయి, రాజేష్, నవీన్, దీపక్‌లు పాల్గొన్నారు.

మాండోస్ తుఫాన్‌కు ప్రజలు అప్రమత్తంగా వుండాలి

కావలి రూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన మాండోస్ తుఫాన్‌కు కావలి మండల తీర ప్రాంత ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కావలి తహశీల్దార్ కోలగల్ల మాధవరెడ్డి తెలిపారు. ఈ తుఫాన్ ప్రభావంతో రెండు రోజులు పాటు వర్షాలు పడి చలిగాలులు వీచే ప్రమాదం వుందని తెలిపారు. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాలలో వుంటే ప్రజలు లోతట్టు ప్రాంతాల నుండి ఎత్తైన ప్రదేశాలకు, తుఫాన్ పునరావాస భవనాల వద్దకు వెళ్లాలన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదన్నారు. తుఫాన్ వల్ల ఎలాంటి సంఘటనలు జరగకుండా బలగాలను కూడా సిద్ధం చేయడం జరిగిందన్నారు. అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చి అప్రమత్తంగా వుండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. తుఫాన్ ప్రభావాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలను, మత్స్యకారులను, అధికారులను అప్రమత్తం చేస్తున్నామన్నారు. కావలి రూరల్ ఎస్ఐ వెంకట్రావు కావలి మండలంలోని తీర ప్రాంతాల్ని శుక్రవారం సందర్శించి ప్రజలకు, మత్స్యకారులకు తగిన సలహాలు, సూచనలు అందజేశారు.

మానవ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలి

కావలి, డిసెంబరు 9 ప్రభాతవార్త: మానవ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ పి.జానకిరాం తెలిపారు. శుక్రవారం శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జానకిరాం మాట్లాడారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబరు 10వ తేది ఎందుకు నిర్వహిస్తున్నారన్న విషయంపై ఆయన వివరించారు. మానవ హక్కుల, వినియోగదారుల ఫోరం నెల్లూరు జిల్లా అధ్యక్షులు పైడి కాంతారావు, రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి బి.మోహన్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ పివిరావు, డాక్టర్ యం.రవికాంత్, ఎన్ఎస్ఎస్ పివో సాయి, కామర్స్ అధ్యాపకులు మహ్మద్ రఫీ తదితరులు పాల్గొని మానవ హక్కులపై అవగాహన కల్పించారు.

బోగోలులో మొదలైన వర్షం

బిట్రగుంట,డిశంబర్9,ప్రభాతవార్త; బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంవల్ల బోగోలు మండలంలో శుక్రవారం మద్యాహ్నంనుండి తెలికపాటి వర్షాలు ప్రారంభమైనాయి.తుఫాను తీరందాటే సమయంలో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమౌతోంది.చెన్నైకి షుమారుగా 300కిలోమీటర్ల దూరంలోవున్న ఈతుఫాను దక్షిణకోస్తా తీరప్రాంతాలపై అధిక ప్రభావం చూపించనున్న నేపద్యంలో అదికార యంత్రాంగం అప్రమత్తమైంది తుఫాను ప్రభావంవల్ల శుక్రవారం జిల్లా విద్యాశాఖాదికారి అదేశాలమేరకు పాఠశాలలకు సెలవు ప్రకటించారు.తహసిల్‌దార్ కార్యాలయంలో కంట్రోల్‌రూము ఏర్పాటుచేశారు.

అప్రమత్తమైన అధికార యంత్రాంగం

జలదంకి,డిశంబర్9,ప్రభాతవార్త; బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను నేపద్యంలో జలదంకి మండలంలో అధికార యంత్రాంగం అన్నివిధాలా అప్రమత్తమైంది స్తానిక తహసిల్‌దార్ కార్యాలయంలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు ఆయా ప్రంచాయతీల సమాచారం తెలుసుకుంటూ తగువిధంగా చర్యలు చేపట్టేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తహసిల్‌దార్ పద్మావతి తెలియజేశారు.అందరు వి,ఆర్,ఒలు గ్రామాలలో వుండి ప్రజలను చైతన్యపరిచే విధంగా అవగాహనకల్పించాలని ఆదేశించారు.ఎక్కడైనా ఎలాంటి విపత్తు తలెత్తినా వెంటనే కార్యాలయానికి సమాచారమివ్వాలని చెప్పారు.కాగా మండలంలో శుక్రవారం మద్యాహ్నంనుంచే తేలికపాటి జల్లులు కరుస్తున్నాయి.చలితీవ్రత పెరగడంతోపాటు ఈదురుగాలు వీస్తున్నాయి.జిల్లా విద్యాశాఖాదికారి ఆదేశాల మేరకు శుక్రవారం మద్యాహ్నంనుంచి పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

అవినీతిని నియంత్రించాలి

జలదంకి,డిశంబర్9,ప్రభాతవార్త;సమాజంలో పెరుగుతున్న అవినీతిని నియంత్రించి అవినీతి నిరోధక చట్టాలను పటిష్టంగా అమలు పరచాలని లోక్‌సత్తా ఉద్యమసంస్త సమన్వయకమిటి సభ్యులు ఎం.మాలకొండారెడ్డి అన్నారు.శుక్రవారం స్తానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో అవినీతి వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు.ఈసందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతు దీని నిరోదానికి రాష్ట్ర స్తాయిలో ఎ.సి.బి,సి.బి.సి.ఐ.డి,సి.ఐ.డిలు కేంద్రస్తాయిలో సి.బి.ఐ వంటి దర్యాప్తు సంస్తలు నిరంతరం కృషిచేస్తున్నా అవినీతి పెరుగుతూనే వుందని ఆవేదన వ్యక్తంచేశారు.పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాద్యాయుడు వై.మాల్యాద్రి మాట్లాడుతునేటి పిల్లలే రేపటి పౌరులని ప్రతి విద్యార్థి సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగివుండాలన్నారు.అలాగే అవినీతి నిరోదక చట్టాలను తెలుసుకుంటు మహాత్మాగాంది కలలుగన్న అవినీతి రహిత సమాజంకోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాద్యాయినీ,ఉపాద్యాయులు,పిల్లలు పాల్గొన్నారు.

గర్భిణిలకు వైద్య పరీక్షలు

సంగం డిసెంబర్ 9 ప్రభాత వార్త: సంగం పిహెచ్‌సిలో మాతృత్వ సురక్ష యోజన కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ప్రతీమ గర్భిని స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతు తుఫాన్ నేపద్యంలో గ్రామాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని వేడి నీరు త్రాగాలని ఆమె సూచించారు.

గడపగడపకు మన ప్రభుత్వం 11నుండి

మర్రిపాడు,డిసెంబర్9ప్రభాతవార్త: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలను ఆదివారం నుండి జరుగు తాయని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతిరోజూ 3.30గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. 11నుండి 13వ తేదీ వరకు మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి సచివాలయం పరిధిలో, 14నుండి 16వ తేదీ వరకు కంపసముద్రం సచివాలయం ,19, 20 తేదీల్లో సంగం మండలం తరుణవాయి సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు జరుగుతాయని, ఈకార్యక్రమాలకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయంతం చేయాలని వారు కోరారు.

నా పొలాన్ని ఆక్రమించారు

అనంతసాగరం,డిసెంబర్9ప్రభాతవార్త: అనంతసాగరం మండలం మినగల్లు సచివాలయ పరిధిలో ఆక్రమణకు గురైన తన పొలాన్ని తనకు ఇప్పించాలని శుక్రవారం డిప్యూటీ తహసిల్దార్ టి .ప్రదీప్‌కు కడపజిల్లాకు చెందిన బాలకొండయ్య వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా బాధితుడు బాల కొండయ్య విలేకర్లతో మాట్లాడుతూ ఆత్మకూరుకు చెం దిన వ్యక్తి పొలాన్ని తాను కొన్నానని , 2019మార్చి 25న తన పేరు మీద రిజిస్టర్ అయ్యిందన్నారు. కాకూరువారిపల్లెకు చెందిన వ్యక్తులు తన పొలాన్ని ఆక్రమించుకొని దౌర్జన్యంగా సాగుచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరు మీద గ్రామ అదంగలు వన్ బి మంజూరైందన్నారు. కావున తన పొలాన్ని తనకు ఇప్పించాలని ఆయన కోరారు.

వైసిపి నేత కేతిరెడ్డిని సత్కరించిన నేతలు

కావలి, డిసెంబరు 9 ప్రభాతవార్త: కావలి పట్టణ వైసిపి మాజీ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి జన్మదిన వేడు కల్ని శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. రెవెన్యూ శాఖకు చెందిన సిఎస్ డిటిలు మలిశెట్టి సురేష్‌బాబు, పొను గోటి వెంకట్రామిరెడ్డి, వైసిపి నేతలు క నమర్లపూడి వెంకట నారాయణ, ప్ర ముఖ బిల్డర్లు కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి, కలవకూరి సుగుణకు మార్‌రెడ్డి, ప్రముఖ రియల్టర్ నాగిశెట్టి మాలకొండయ్యనాయుడు,రవి తదితరులు కేతిరెడ్డి నివాసానికి వెళ్లి జన్మదిన కేక్‌ను కట్ చేశారు. దుశ్శాలువాలతో, పూలమాలలతో ఆయనను ముంచెత్తారు.

పేద పిల్లల్ని ఆదుకోవడం అభినందనీయం

కావలి, డిసెంబరు 9 ప్రభాతవార్త: పేద పిల్లల్ని ఆదుకోవడం ఎంతైనా అభినందనీయమని కావలి పద్మజ నర్సింగ్ హోమ్ ప్రముఖ వైద్యురాలు పి.పద్మజ తెలిపారు. కావలి వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో శుక్రవారం 18 మంది పేద పిల్లలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యంతో పాటు వెయ్యి రూపాయల డిపాజిట్ పుస్తకాల్ని డాక్టర్ పి.పద్మజ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద పిల్లలకు విద్య, వైద్యం సంరక్షణ విభాగం ఏర్పాటు చేసి వారిని ఆదుకోవడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమంలో తాను భాగస్వామి కావడం తనకెంతో ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగపట్నం సురేంద్ర, కుట్టు శిక్షణ మహిళలు,పేద పిల్లలు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావం వల్ల సముద్రంలో ఎగిసిపడుతున్న అలలు

బిట్రగుంట, డిసెంబరు 9 ప్రభాతవార్త బంగాళాఖాతంలో ఏర్పడిన మాండౌస్ తుఫాన్ ప్రభావం వల్ల మండలంలోని సముద్రతీర ప్రాంతాలైన తాటిచెట్లపాళెం, జువ్వలదిన్నె తదితర గ్రామాలలో సముద్రం అల్లకల్లోలంగా తయారైంది. తీవ్ర పెనుగాలులు, సముద్రంలో అలలు ఎగిసిపడటంతో తుఫాన్ తీవ్రంగా వుందని మత్స్యకారులు అనుభవపూర్వకంగా చెబుతున్నారు. తీర ప్రాంత గ్రామాల్లో ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు మండల ప్రత్యేకాధికారి, డ్వామా పిడి డి.వెంకట్రావు, తహశీల్దార్ లక్ష్మీనారాయణలు శుక్రవారం పర్యటించారు. ఈ తుఫాన్ శుక్రవారం అర్ధరాత్రి కానీ శనివారం వేకువజామున గానీ తీరం దాటే అవకాశం వుందని ప్రజలు అప్రమత్తంగా వుండాలని, తీరం దాటిన తర్వాత భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నందున ముంపుకు గురయ్యే ప్రాంతాల్లోని ప్రజల్ని సురక్షిత ప్రదేశానికి ఎంపిడివో కార్యాలయం వెనుక వున్న గిరిజన శిక్షణ కేంద్రానికి తాత్కాలికంగా తరలించేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు.

బైకు బోల్తా-ఒకరు మృతి

సీతారామపురం డిసెంబర్ 9 ప్రభాతవార్త బైకు అదుపుతప్పి రిటైడ్ ఆర్మి జవాన్ తోట మల్లికార్జున (40) చెందిన ఘటన శుక్రవారం మండలంలోని దేవిశెట్టిపల్లి గ్రామ సమీపాన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మృతుడు శుక్రవారం ఉదయం మద్యం సేవించి సీతారామపురం నుండి స్వగ్రామమైన దేవిశెట్టిపల్లికి తిరిగి తన మోటార్‌బైకుపై వస్తున్న తరుణంలో నాగరాజుపల్లి,దేవిశెట్టిపల్లి మార్గ మద్యంలో కల మలుపు వద్ద ఆదుపుతప్పి రహదారిపక్కన ఉన్న గుంటలో పడి మృతి చెందాడు.అటువైపుగా వెళుతున్న గ్రామస్తులు గ్రామంలోని ప్రజలకు తెలపడంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి.మృతినికి భార్య ఇద్దరు కుమారులున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె కిషోర్‌బాబు తెలిపారు.

రామతీర్థం వద్ద ఎగిసిపడుతున్న అలలు

విడవలూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త తుపాన్ ప్రభావంతో విడవలూరు మండలంలోని రామతీర్థం సముద్ర తీర్థ ప్రాంతంలో అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి.బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం తీవ్ర తుఫాన్‌గా మారడంతో తీర ప్రాంతంలోని ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. అలలు 5 నుండి 7 అడుగులు ఎగిసిపడుతున్నాయి.సముద్రం 10 అడుగుల వరకు ముందుకు వచ్చింది.మత్యకారులు తమ బోట్లను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారి చేస్తున్నారు.ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తునా న్నరు.

నాగులవరంలో గడపగడపకు మన ప్రభుత్వం

బిట్రగుంట, డిసెంబరు 9 ప్రభాతవార్త బోగోలు మండలం నాగులవరం గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. తుఫాన్ తీవ్రత వున్నా భారీ వర్షం కురుస్తున్నా బురద రోడ్లలో ఇంటింటికి వెళ్లి లబ్ది దారులకు గడిచిన మూడున్నర సంవత్సరాలుగా తమ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గురించి ఆయన వివరించారు. త్వరలో సచివా లయానికి పది లక్షల రూపాయలు చొప్పున ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కానున్నా యని ఆ నిధులతో అధ్వానస్థితిలో వున్న అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పి స్తామన్నారు. సకాలంలో వర్షాలు కురుస్తున్నందున రైతులకు పంటపూర్తయ్యేంత వరకు సాగునీటికి ఇబ్బంది లేకుండా అందిస్తా మన్నారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిడివో ఆర్.గోవిందరావు, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యులు బీద ఫ్లెక్స్‌లు తొలగిస్తే అడ్డుకుంటాం !

కావలి, డిసెంబరు 9 ప్రభాతవార్త రాజ్యసభ సభ్యులు, ఒంగోలు, బాపట్ల, పల్నాడు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్ రావు ఫ్లెక్సీలు తొలగించి ఆయనను అవమానపర్చ వద్దని బీద అభిమానులు గందరగోళం సృష్టించారు. మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, మున్సిపల్ అధికారుల ను బీద అభిమానులు శుక్రవారం అడ్డుకున్నారు. పెద్దపెద్ద కేకలు వేస్తూ ఆర్టీసి బస్టాండ్ సెంటర్‌లో గందరగోళం సృష్టించారు. రెడ్డి గారూ (మున్సిపల్ కమిష నర్‌ని) బీద ఫ్లెక్స్‌లు తొలగించి బిసిలను అవమానపర్చ వద్దని మద్దూరుపాడు మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ, కావు నేత నువ్వు శెట్టి జనేష్‌లు గందరగోళం చేశారు. కావలిలో బీద మస్తాన్‌రావు ఫ్లెక్స్‌లే కనప డతాయి తప్ప నెలల తరబడి ఏర్పాటు చేసిన ఫ్లెక్స్‌లు కనపడవా అంటూ మున్సిపల్ కమిషనర్ బి.శివా రెడ్డిపై మండిపడ్డారు. బీద మస్తాన్‌రావు వైసిపి పార్టీలో చేరిన తర్వాత కూడా ఆయన ఫ్లెక్స్‌లు తొలగించి అవమానపర్చడం ఏమిటని వారు ప్రశ్నించారు. కావలి పట్టణంలో నెలల తరబడి రోడ్డుకు ఇరువైపుల 30 పైచిలుకు ఫ్లెక్స్‌లు తాండవం చేస్తుంటే ఈ కమిషనర్‌కు కనపడవా అని వారు ప్రశ్నించారు. బియంఆర్ ఫ్లెక్స్‌లు అంటే భయమా, చులకన భావమా అంటూ కేకలు వేస్తూ గందరగోళం సృష్టించారు. కమిషనర్‌ని రెడ్డి గారూ...రెడ్డి గారూ అంటూ ఫ్లెక్స్‌లు తీయనీయకుండా అడ్డుపడ్డారు. ఈ వివాదానికి ఆర్టీసి కూడలిలో జనం వింటూ నిలబడిపోయారు. కావలి పట్టణంలో బియంఆర్ ఫ్లెక్స్‌లు తొలగించడం ఇది మూడో సారి అని వాపోయారు. బీద మస్తాన్‌రావు ఫోన్ చేస్తే ఫ్లెక్స్‌లు వుంచుతానని కమిషనర్ బహిరంగంగా అనడం ఏమిటని వారు ప్రశ్నించారు. తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరికలు చేశారు. ముఖ్యమంత్రి జయహో బిసి నినాదంతో బిసిలకు పెద్దపీట వేస్తున్న తరుణంలో కావలిలో బిసిలకు అవమానం జరగడం ఎంతవరకు సమంజసమని వారుతెలిపారు. ఈ విషయాన్ని బీద మస్తాన్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. కావలిలో బీద ఫ్లెక్స్‌ల దుమారం తీవ్ర చర్చనీయాంశమైంది.

రంగనాధుని సేవలో మెగాస్టార్ చిరు సోదరి కుటుంబం

నెల్లూరు,డిసెంబరు9 ప్రభాతవార్త-విద్య మెగాస్టార్ చిరంజీవి, జనసేన అదినేత పవన్‌కళ్యాణ్‌ల సోదరి , టాలీవుడ్ హీరోలు సాయి దరమ్‌తేజ్, పంజా వైష్ణవ్‌తేజ్ ల తల్లిదండ్రులు విజయదుర్గ, ప్రసాద్ లు శుక్రవారం నగరంలోని శ్రీ తల్పగిరి రంగనాధస్వామిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు విజయ దుర్గ దంపతులకు ఆలయం లోనికి సాధర స్వాగతం పలికి దగ్గరుండి స్వామి వారి దర్శనాన్ని చేయించారు. అనంతరం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగనాధులని ఆలయ ప్రాంగణంలోని వెంకటేశ్వరస్వామి వారి ఆలయాని సైతం వారు సందర్శించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ బాల్యంలో నెల్లూరు నగ రంలో నివసించటం జరిగిందన్నారు. తమకు వీలు కుది రినప్పుడల్లా ఇలా ఇక్కడకు వచ్చి రంగనాధుని దర్శిం చుకోవటం ఆనవాయితీగా వస్తుందని, ఇటీవల తమ కుమారుడు సాయిధరమ్‌తేజ్‌కు ప్రమాదం సంభవించిందని,దానినుండి తమ కుమారుడు క్షేమ ంగా బయట పడటంతో స్వామివారిని దర్శించుకునేందుకు ఇక్కడికి రావటం జరిగిందన్నారు. స్వామివారి దర్శనానంతరం తమ మనస్సు ఎంతో సంతోషంగా ఉందని దంపతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన పరిజ్ఞానంతో మార్కెటింగ్ సౌకర్యం

వలేటివారిపాలెం డిశంబరు 9, ప్రభాతవార్త రైతుల సౌకర్యార్థం పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పనలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వనరులు, వసతులు కల్పిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం మేరకు ఈ పరిజ్ఞానం రైతుల వద్దకే చేరుతున్నట్లు ఆయన చెప్పారు.ఇందులో బాగంగానే వలేటివారిపాలెం మండల కాంప్లెక్స్ ఆవరణలో శుక్రవారం ఇందుకు సంబందించిన భవనానికి ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ఉత్పత్తుల నిల్వకు,మార్కెటింగ్‌కు సరియైన వసతి,తగిన పరిజ్ఞానం లేనందున రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు.పంట ఉత్పత్తులను దళారుల ప్రమేయంతో నామమాత్రంధరలకు తెగనమ్ముకుంటున్నట్లు ఆయన అవేదన వ్యక్తం చేశారు.ఈ ఇబ్బందులును అధిగమించెందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.దీనిద్వారా రైతులు పండించిన పంటనిల్వలను గ్రేడింగు చేయుటకు,నిల్వచేయుటకు అవకాశం లబిస్తున్నట్లు చెప్పారు.అదేవిధంగా అంతర్జాతీయ మార్కెట్ ధరల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునే ఇంటర్నెట్‌లాంటి ఆధునిక పరిజ్ఞానాన్ని సైతం ఇక్కడే పొందుపరుస్తున్నట్లు తెలిపారు.దీంతో దేశవిదేశాలలో ఉత్పత్తుల ధరల తాజా వివరాలను తెలుసుకోవచ్చన్నారు.ఇందుకు రైతు ఉత్పత్తిదారులు సంఘాలకు అవగాహన కల్గించి, రైతులే నేరుగా తమ పంట ఉత్పత్తుల ధరలను తెలుసుకొనే సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు.డీఆర్‌డీఏ పీడీ సాంబశివరావు మాట్లాడుతూ సుమారు రూ.15లక్షలతో భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.మరో రూ.5 లక్షలతో కోల్డ్‌స్టోరేజి నిర్మించనున్నట్లు తెలిపారు.జిల్లా ఉద్యానవన శాఖాధికారి సుబ్బారెడ్డి ఈ కేంద్రం వలన రైతులకు ఒనగూరే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మౌనిక,ఎంపీడీవో రఫీక్ అహ్మద్,తహసిల్దార్ సుందరమ్మ, ఏపీవో షమీర్‌బాషా,ఏసీ వసుందరాదేవి, ఏపీఎం శ్రీకాంత్‌రెడ్డి, ఏవో హేమంత్ భరత్‌కుమార్,ఎస్సై సుదర్శన్ యాదవ్,వైసీపీ సీనియర్ నేతలు ఇంటూరి హరిబాబు,పరిటాల వీరాస్వామి,అనుమోలు లక్ష్మీనరసింహం, అనుమోలు వెంకటేశ్వర్లు,గురిజాల క్రిష్ణయ్య,యాళ్ల శివకుమార్‌రెడ్డి, సంజీవరెడ్డి, కట్టా హనుమంతరావు,గుత్తా ఆంజనేయులు,ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర,యాళ్ల కిషోర్‌రెడ్డి, రోళ్లపాడు వేణుగోపాలరెడ్డి,సిహెచ్.యానాది,సర్పంచ్‌లు దేగా బుజ్జి, ఇరపని సతీష్,ఓబులకొండయ్య, వింజం వెంకటేశ్వర్లు,పోకూరు నుంచి జగదీష్, డీలరు మద్దాళి రామారావు, శాఖవరం నుంచి వడ్డమూడి నరసయ్య, పెగడా వెంకటేశ్వర్లు, ఎల్లయిసీ మాల్యాద్రి,గుత్తా గోపి,పరిటాల సింగయ్య, సిహెచ్ రాధాకృష్ణ మూర్తి,అంకభూపాలపురం తిరుపతరెడ్డి, పల్లాల వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీ కోదండరామస్వామి ఆలయ చిత్రపట ప్రతిష్టాపన మహోత్సవము

కొడవలూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త : కొడవలూరు మండలం, నార్తురాజుపాలెంలోని హరిజనవాడ నందు కీర్తిశేషులు వీరి సుబ్రహ్మణ్యం, సుందరమ్మగార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు వారి సతీమణి కలైవాణి ఆధ్వర్యంలో సొంత నిధులతో శ్రీ కోదండరామస్వామి వారి నూతన ఆలయ చిత్రపట ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమమును శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమునకు కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. గత రెండురోజుల నుండి నూతన ఆలయంలో హోమాలతో, అభిషేకాలు నిర్వహించారు, చివరి రోజుగా శుక్రవారం ఆలయంలో వేదపండితులతో మంత్రోచారణలు మద్య మంగళవాయిద్యాల నడుమ వందలాది భక్తు మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వైసీపి నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు మండల వైసీపి కన్వీనర్ గంధం వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టువదలని హరిశ్చంద్రుడు ఈ ఖుద్దూస్

కోవూరు,డిసెంబరు 9 ప్రభాతవార్త : సమజంలో ఎంతో మందికి ఎన్నో ఆలోచనలు, కోరికలు ఉంటాయి. అయితే వాటిని చేరడంలో ఎంతో మంది ఆశించిన మేర ముందుకు సాగలేక వెనక్కి వెళ్ళుతుంటారు. దీనికి సరైన కారణం ప్రోత్సాహం , సహకారం పలు సందర్భాల్లో కులమతాలు కూడా కారణభూతాలు అవుతున్నాయి. వాస్తవంగా నాటకాలంటే అమితపిచ్చి ఉన్న కోవూరుకు చెందిన ఖుద్దూస్‌కు అవి అంటే పంచప్రాణాలు ఎంతో మంది దగ్గరకు వాటిని నేర్చుకొనేందుకు ఆయన వెళ్ళిన అందరూ చీదించుకొన్నారే తప్ప ఆశించిన మేర ఎవరు ఖుద్దూస్‌పై దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. అయితే నాటకం నేర్చుకోవాలన్న మక్కువతో ఖుద్దూస్ ప్రారంభంలో ఎన్నో కష్టాలు పడ్డా పట్టువదలని హరిశ్చంద్రునిగా చివరకు విజయం సాధించి ముందుకు సాగారు. అలుపెరగని రీతిలో నాటకరంగంలో అనేక పాత్రలు వేస్తూ ముందుకు సాగారు. ఖుద్దూస్‌కు తొలిసారిగా కోవూరులో వెసిన ఓ నాటకంలో జాంబవంతుని పాత్ర ఖుద్దూస్‌కు వచ్చింది. అయితే ఖుద్దూస్ ఆ పాత్రకు ఆశించిన మేర న్యాయం చేయలేకపోయాడని నాటకాన్ని ఏర్పరచిన నిర్వాహకులు అనేక మాటలు అన్నారు. ఒకవైపు నాటకరంగంపై ఉన్న అభిమానం, మక్కువ మరో వైపు ఆ రంగానికి ఆశించిన మేర న్యాయం చేయలేకపోయామనే మానసిక వేదన ఖుద్దూస్‌ను గురిచేశాయి. అటువంటి సమయంలోనే రాష్ట్రాన్ని మధురగానంతో ఊరుతలూగించిన అప్పటి హరిశ్చంద్ర పాత్ర దారి డి.వి.సుబ్బారావును తన గురువుగా ఖుద్దూస్ భావించుకొన్నారు. ఆ సమయంలోనే ఖుద్దూస్ తండ్రి అకాలమరణం చెందిన కుంగిపోలేదు, ఆ సమయంలోనే ప్రముఖ హార్మోనిస్టు సిహెచ్ వెంకురెడ్డి దగ్గర శిష్యునిగా చేరారు. అక్కడ ఆయన సారధ్యంలో గాత్రాన్ని సాధన చేసి తప్పులను సరిచేసుకొని ముందుకు సాగారు. ఆ నేపథ్యంలో తన ప్రదర్శనలో డీవీ సుబ్బారావుతో పాటు ఖుద్దూస్ పాల్గొని ఆయన హావాభావాన్ని చక్కగా ఆకళింపుచేసుకొని ముందుకు సాగాడు. నిరుపేద కుటుంబంలో పుట్టిన కృషి, పట్టుదల, ఉంటే సాధించలేనిది ఏదీ లేదని ప్రధానంగా కళారంగానికి కులమతాలు అడ్డురావని ఖుద్దూస్ గట్టిగా నిరూపించారు. వాస్తవంగా ఈ రంగంపై మక్కువ చూపేందుకు ఆయన మేనమామ మీరాసాహెబ్ ప్రధాన కారణం. మీరాసాహెబ్ స్వతహాగా కళాకారుడు కావడం వలన ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఖుద్దూస్ హరిశ్చంద్ర పాత్రలో కాటసీను ఆయన పోషించిన తీరు ఆయనకు అనేక అవార్డులు, రివార్డులు తెచ్చి పెట్టాయి.

ఊహించని అవకాశం: 1985 మార్చి 3వ తేదిన ఖుద్దూస్ జీవితంలో మరపురాని రోజుగా నిలిచిపోయింది. అప్పటి వరకు తాను ఎవరిని అయితే గురువుగా భావించి ఏకలవ్యశిషునిగా మారాడే ఆ అభినవ హరిశ్చంద్రుడు డీవీ సుబ్బారావు వద్ద హరిశ్చంద్ర పాత్రలో అవకాశం ఖుద్దూస్‌కు దక్కింది. వచ్చిన అవకాశాన్ని ఖుద్దూస్ పూర్తిగా ఆకళింపు చేసుకొని గురువు ప్రశంసతో పాటు నాటకాన్ని చూడవచ్చిన ప్రేక్షకుల మన్ననలు కూడా ఖుద్దూస్ పొందాడు. హరిశ్చంద్రుని పాత్రలో ఖుద్దూస్ లీనమై నటించడం ఆయన వల్లెవేసిన పద్యాలు విని డీవీ సుబ్బారావు స్టేజీపైనే ప్రశంసలు కురిపించడం ఖుద్దూస్ నేటికి మరచిపోలేకున్నారు. నాటకరంగంలో అప్పట్లోనే ఖుద్దూస్ ప్రముఖ నటులు షణ్ముగ ఆంజనేయరాజు, డీవీ సుబ్బారావు, కె.విరెడ్డి, వెంకటంత్నంనాయుడు, జయరాజ్, తదితరులతో కలిసి అప్పట్లోనే 700 పైగా నాటకాలు ఖుద్దూస్ నటించారు. ఆయన నటించిన పాత్రలకు పలు ప్రాంతాల్లో ఎంతో మంది ప్రశంసలు, అవార్డులు, రివార్డులు ఖుద్దూస్ అందుకొన్నారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు, డాక్టర్ సీవీ నారాయణరెడ్డి, నటులు సోమయాజులు, జమున, రాజేంద్రకవి, తదితర మన్ననలు కూడా ఖుద్దూస్ పొందారు. 1992లో పొద్దుట్రూరులో రాజన్న కవిచే స్వర్ణ కంకాణాన్ని స్వీకరించిన ఘట్టం తన జీవితంలో మరుపరానిరోజుగా మిగిలిపోయిందని ఖుద్దూస్ అంటారు. గత సంవత్సరం జరిగిన ఉగాది పురస్కారాల్లోకోవూరులోని పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. అలాంటి ఖుద్దూస్ కోవూరు వాసి కావడం కోవూరు వాసుల అదృష్టం,

ఇరిగేషన్ కాలువకు పూడిక తీయించాలి

కోవూరు,డిసెంబరు 9 ప్రభాతవార్త : : కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో ఇరిగేషన్ కాలువలు గుర్రపు డెక్కలతో దట్టంగా నిండి ఉన్నాయని, వెంటనే వాటిని పూడిక తీయించేలా అధికారులు దృష్టి పెట్టాలని మండల వ్యవసాయ సలహా మండలి వైర్మన్ ప్రసాద్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్ రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల యాంత్రీకరణ పథకం కింద ట్రాక్టర్లు పొందిన రైతులకు సబ్సిడీ నిధులు వారి వారి ఖాతాలో జమకాలేదన్నారు. ఈ విషయమై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుజాత మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ సీజన్‌కు సంబంధించి కాంప్లెక్స్ ఎరువులు, పొటాష్, స్టాక్ సిద్ధంగా ఉంచామన్నారు. అదేవిధంగా ఈ సీజన్‌కు సంబంధించి రైతులు జింక్ సల్ఫేట్‌ను దుక్కిలోనే వేసుకోవాలని సూచించారు. దుక్కిలో వేయలేని రైతులు పైపాటుగా జింక్ సల్ఫేట్‌ను పిచికారి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎస్ నరసింహులురెడ్డి సలహా మండలి సభ్యులు సుధీర్‌రెడ్డి, రైతులు , వ్యవసాయ శాఖ సహాయకులు ఉన్నారు.

రూరల్ ఎమ్మెల్యేతో టిడిపి నేత రాచాల రవికుమార్‌యదవ్ బేటీ

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 9, ప్రభాతవార్త: నెల్లూరు రూరల్ మాజీ జెడ్పీటీసీ మెంబర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాచాల రవికుమార్‌యాదవ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం భేటీ అయ్యారు. రాష్ట్ర బీసీ నాయకులు, నెల్లూరు రూరల్ మాజీ జెడ్పీటీసీ మెంబర్, టీడీపీ సీనియర్ నాయకులు రాచాల రవికుమార్‌యాదవ్ ఈ నెల 17వ తేదీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరిబాబు యాదవ్ పాల్గొన్నారు.

సెల్ఫ్‌బీ పరీక్షల్లో ప్రతిభ చూపిన డాక్టర్ కిషోర్స్‌రత్నం విద్యార్థులు

నెల్లూరు,డిసెంబరు9 ప్రభాతవార్త-విద్య సెల్ఫ్‌బీ చెన్నై సంస్థ పాఠశాలల స్థాయిలో నిర్వహించిన సెల్ఫ్‌బీ పరీక్షల్లో నగరంలోని స్థానిక సరస్వతి నగర్‌లోని డాక్టర్ కిషోర్స్ రేస ఇంటర్నేషనల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రతిభ చూపిన చిన్నారులకు స్థానిక పాఠశాలలో కిషోర్స్ రత్నం పాఠశాలల జిఎం రామూర్తి నాయుడు పుష్పగుచ్చాలు అందించిఅభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు 11మంది ద్వితీయశ్రేణికి అర్హత సాధించటం జరిగిందన్నారు. ఈ పరీక్షల్లో తమ విద్యార్థులు కె.రిషిత 92 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానాన్ని సాధించి బంగారుపతకాన్ని కైవశం చేసుకుందని, కె.మెహిత్ దేవాంశ్88 మార్కులతో ద్వితీయ స్థానాన్ని దక్కించుకుందని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను తమ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణ కిషోర్,వాసంతి కిషోర్‌లు ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉత్తమ ప్రతిభ చూపిన చిన్నా రులు భవిష్యత్‌లో కూడా మరిన్ని విజయాలుసాధించాలని ఆయన కోరారు.పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్‌రెడ్డి రాజకీయ ప్రయోజనానికి ఇంట్లో ఆడవాళ్ళను సైతం రోడ్డుకీడుస్తాడు

నెల్లూరు డిసెంబర్ 9, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి తన రాజకీయ జీవితం కోసం ఆయన ఇంట్లోని ఆడవాళ్ళని కూడా రోడ్డుకి ఈడ్చేందుకు వెనుకాడబోడని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ధ్వజమెత్తారు. శుక్రవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్ అసతోమా సద్గమయా తమసోమా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయా ఓం శాంతి శాంతి శాంతిః అనే శ్లోకంతో సమావేశంతో పాత్రికేయుల సమావేశం ప్రారంభించారు. సత్యం అసత్యం ఏంటో తెలుసుకోవాలని శ్రీధర్‌రెడ్డిది దృతరాష్ట్రుడి కౌగిలిని అర్థం చేసుకుని జ్ఞానంతో చూడాలని ఆ శ్లోక అర్థాన్ని వివరించాడు. శ్రీధర్‌రెడ్డి మీడియా సమావేశంలో అందరం ఆశ్చర్యానికి గురి అయ్యామన్నారు. ఆయన కుటుంబసభ్యులను మేము ఎప్పుడు దూషించామో అర్థం కావడం లేదన్నారు. శ్రీధర్‌రెడ్డి తన రాజకీయ జీవితం కోసం ఆయన కుటుంబసభ్యులను సైతం బజారుకి ఈడ్చేందుకు కూడా వెనుకాడరని, అలాంటి ఇంకిత జ్ఞానంలేని పనులు చేసేది ఒక్క వైసీపీ నాయకులే తప్ప బుద్ధి ఉన్నవాడు, కడుపుకు అన్నం తిన్నవాడు ఎవడూ రాజకీయాల కోసం తన కుటుంబసభ్యులను రాజకీయాల్లోకి లాగరన్నారు. గతంలో ఆయన అన్న మాటలను గుర్తు చేస్తూ తాను నిద్రలో కూడా రాజకీయాల గురించే ఆలోచిస్తూంటానని అన్నాడని, అది నిజమేనని నిద్రలో కూడా ఆయనకు కుటుంబం, బంధం, బంధుత్వం, స్నేహం, ధర్మం గురించి శ్రీధర్‌రెడ్డి ఆలోచించే వ్యక్తి కాదని ఆరోపించాడు. ఏవరైనా ప్రత్యర్థుల కుటుంబాలపై అసభ్యకరంగా మాట్లాడితే తామే పార్టీని నుండి వెలివేస్తామన్నారు. ఆయన కుటుంబసభ్యులను అసభ్యకరంగా మాట్లాడినా, పోస్టింగులు ఏమైనా పెట్టి ఉన్నా అవి చూపించి పోలీసుస్టేషన్‌లో కేసు ఎందుకు పెట్టలేదని శ్రీధర్‌రెడ్డి సూటిగా ప్రశ్నించాడు. ఆయన భార్య నాకు సోదరి సమానురాలన్నారు. అల్లాబక్షు నన్ను రాజకీయంగా విమర్శించాడని అతనిని చంపడానికి ప్రయత్నించిన శ్రీధర్‌రెడ్డి కంప్లైంట్ ఎందుకు ఇవ్వలేదన్నారు. అల్లాబక్షును చంపేందుకు శ్రీధర్‌రెడ్డి తాగేసి బైకుపై కల్లు తాగిన కోతి వేసిన వేషాలను తాము సీసీ కెమెరాలోని రికార్డు అయ్యాయని వాటిని తెప్పించుకుని చూడవచ్చన్నారు. పోలసులు శ్రీధర్‌రెడ్డిలు అపూర్వ సహోదరులని కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి సంఘటన జరిగినప్పుడు సీసీ ఫుటేజ్‌ను రెండు నిమిషాల్లో ప్లే చేసిన పోలీసులు, తమ పోలీసులకు ఏవైనా ఆరోపణలు వస్తే రెండు నిమిషాల్లో సీసీ ఫుటేజ్‌ను తెప్పించే పోలీసులు ఇంత జరిగిన వాటిని తెప్పించలేదని ఏద్దేవా చేశారు. అల్లాబక్షు, మాతంగి.కృష్ణలపై దా